జగనన్న పాలన దేశానికే ఆదర్శం

మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పోడూరు: గడిచిన నాలుగున్నరేళ్లలుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న పాలన దేశానికే ఆదర్శనీయమని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. తూర్పుపాలెం గ్రామంలో బుధవారం సర్పంచ్ గుబ్బల ఉషారాణి బ్రహ్మం అధ్యక్షతన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయం వద్ద ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద, సామాన్య ప్రజలకు రికార్డు స్థాయిలో సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అనారారు. అనంతరం సంక్షేమపథకాల ద్వారా ప్రజలకు అందించిన లబ్ధి వివరాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, మినిమించిలిపాడు సర్పంచ్ రామన వీర్రాజు, జేసీఎస్ కన్వీనర్ పైడి ఏసుబాబు, మండల కన్వీనర్ పిల్లి నాగన్న, ఏఎంసీ చైర్‌పర్సన్ చిల్లే లావణ్య, వైస్‌చైర్మన్ గుబ్బల వీరబ్రహ్మం, సొసైటీ డైరెక్టర్ గొట్టుముక్కల ఏసురత్నం, ఇర్రింకి శ్రీనివాస్, గుబ్బల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణేశ్వరంలో..

నరసాపురం రూరల్: మండలంలోని లక్ష్మణేశ్వరం గ్రామంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మణేశ్వరం-1 సచివాలయం వద్ద సర్పంచ్ తిరుమాని వెంకట్రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, ఎంపీపీ మైలాబత్తుల సోనీ తదితరులు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతీ పేద వారినీ గుర్తించి చేయూతనివ్వాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. కుటుంబంలో మేలుచేసి భరోసాగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించడంతోపాటు, గ్రామంలో ఈ నాలుగన్నరేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలకు వెచ్చించిన మొత్తాలతో కూడిన ఫ్లెక్సీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మత్తే సువర్ణరాజు, దొంగ మురళీకృష్ణ, ఎంపీటీసీ కోలపర్తి రామకృష్ణ, అల్లు చంద్రశేఖర్, పరసా శ్రీను, శ్రీదేవి, చినమిల్లి చందు, పద్మరాజు, బాలం నాగేశ్వరరావు, బాలం మల్లేశ్వరరావు, ముద్దాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: సంక్షేమ పథకాల రథసారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని నారినమెరక సర్పంచ్ వలవల లక్ష్మీ కోరారు. నారినమెరక గ్రామంలోని సచివాలయం వద్ద బుధవారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. ముందుగా నారినమెరక గ్రామంలో ఈ నాలుగున్నరేళ్లలో ప్రత్యక్ష నగదు బదిలీలో 25 పథకాల ద్వారా రూ.10.57 కోట్లు, పరోక్ష నగదు బదిలీలో మరొక 8 పథకాల ద్వారా రూ.3.84 కోట్లు, గ్రామాభివృద్ధికి రూ.2.69 కోట్లు వెరసి మొత్తం రూ17.10 కోట్లు ఖర్చు చేసినట్లు వివరిస్తూ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన బోర్డులను నాయకులు ప్రారంభించారు. అనంతరం సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ ఓదూరి భాస్కరరావు ఎంపీటీసీ సభ్యుడు ఇసుకపల్లి శ్రీధర్‌వర్మ, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్డి వసంతం, ఉప సర్పంచ్ వడ్డి శేఖర్‌బాబు, నాయకులు శీలం రామారావు, మామిడిశెట్టి చిట్టిబాబు, బుంగా పెద్దిరాజు, వలవల సత్యధర్మారావు, ఇసుకపల్లి రామరాజు, రుద్రరాజు శ్రీనివాసరాజు, వలవల సత్తిబాబు, బుంగా సుభాకర్, ఉచ్చుల స్టాలిన్ పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో చేనేత కార్మికులకు అధిక లబ్ధి చేకూరిందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు చెప్పారు. పాలకొల్లు మండలం దగ్గులూరు గ్రామ సచివాలయ ఆవరణలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల సూచిక ఫ్లెక్సీని ఆవిష్కరించారు. గ్రామంలో లబ్ధిదారులకు ప్రత్యక్ష నగదు బదిలీ పథకం కింద రూ.22,73,59,741, పరోక్ష ప్రయోజనాల కింద రూ.7,67,81,295, అలాగే శాశ్వత కట్టడాలకు రూ.4,88,11,680లు ప్రయోజనం పొందినట్లు వైఎస్సార్ సీపీ నాయకులు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విశ్వనాథం కనకభద్రం, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, మండల కోఆప్షన్ మెంబర్ తండా ఇస్సాక్‌రాజు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేటి సూర్యనారాయణ, నోడల్ అధికారి కేఎం వైభవతి, వీఆర్వో డి నాగరాజు, సచివాలయ కన్వీనర్ పార్శి వెంకటరత్నం, ఉపసర్పంచ్ విశ్వనాథం పేరయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఏనుగుపల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా ఖాతాలకు జమ చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి అన్నారు. బుధవారం పెనుమంట్ర మండలం భట్లమగుటూరులో సర్పంచ్ బయ్యే సుగుణమ్మ అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సెంటర్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు ఈది అనిత ప్రవీణ్ పార్టీ జెండా ఎగురవేశారు. పంచాయతీ కార్యాలయం వద్ద సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఎంపీపీ ఆవిష్కరించారు. అనంతరం గ్రామ పంచాయతీ వద్ద జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల కాలంలో గ్రామంలో రూ. 9.55 కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేయగా, రూ. 1.65 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. కార్యక్రమంలో పెనుగొండ ఏఎంసీ చైర్‌పర్సన్ వెలగల వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గూడూరి దేవేంద్రుడు, ఎస్సీసెల్ అధ్యక్షులు బొర్రా రవికుమార్, మహిళా నాయకురాలు, మార్టేరుఎంపీటీసీ సభ్యురాలు కర్రి అనురాధ జోగిరెడ్డి, సచివాలయ కన్వీనర్ కొవ్వూరి చిన్నారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఈది యాకోబ్, లక్ష్మీపతిరాజు పాల్గొన్నారు.


పోడూరు: తూర్పుపాలెంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు


పెనుమంట్ర: భట్లమగుటూరులో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న వైస్ ఎంపీపీ


నరసాపురం రూరల్: లక్ష్మణేశ్వరం-1 సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం


యలమంచిలి: నారినమెరక గ్రామంలో మాట్లాడుతున్న సర్పంచ్ వలవల లక్ష్మీ


పాలకొల్లు అర్బన్: దగ్గులూరులో సంక్షేమ, అభివృద్ధి పనుల సూచిక ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

క్లుప్తంగా

శాశ్వత భూ హక్కు పత్రాల పంపిణీ


పత్రాలు పంపిణీ చేస్తున్న ఆర్డీఓ, పీవీఎల్

ఆకివీడు: ఎస్సీలకు శాశ్వత భూ హక్కు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం చరిత్రాత్మకమని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మండలంలోని గుమ్ములూరు పంచాయతీ కార్యాలయం వద్ద శాశ్వత భూ హక్కు పత్రాల్ని బుధవారం ఆయన ఆర్డీఓ శ్రీనివాసులు రాజుతో కలిసి పంపిణీ చేశారు. పీవీఎల్ మాట్లాడుతూ ఆకివీడులోని ధర్మాపుర అగ్రహారంలో ఉన్న ఎస్సీలకు మండలంలోని అప్పారావు పేట గ్రామంలో ఉన్న 15 ఎకరాల 50 సెంట్ల భూమిని 2001లో 33 మందికి పంపిణీ చేశారని చెప్పారు. వీరందరికీ శాశ్వత పత్రాల్ని అందజేస్తున్నామని ఆయన తెలిపారు. ఆర్డీఓ శ్రీనివాసులు రాజు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న చర్యతో భూములకు అధిక ధరలు వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీఓ కందుల వాణి, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు అన్యం కృష్ణ, సర్పంచ్ కోట అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వడ్డీ రాయితీ పంపిణీ

వీరవాసరం: రైతులకు ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందిస్తున్నట్లు అండలూరు సొసైటీ చైర్మన్ మానుకొండ ప్రదీప్ కుమార్ తెలిపారు. సొసైటీలో బుధవారం జరిగిన వడ్డీ రాయితీ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు అండగా నిలుస్తున్నారని చెప్పారు. రైతు భరోసా కేంద్రాల నిర్మాణం, పంటకు మద్దతు ధర, సకాలంలో బీమా పంపిణీ, రైతులకు ఆర్థిక చేయూత తదితర కార్యక్రమాలు చేపడుతున్నట్లు గుర్తుచేశారు. అండలూరు సొసైటీ పరిధిలో 1,350 మంది రైతులకు సుమారు రూ.30 లక్షలు మేర వడ్డీ రాయితీని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లింగం శ్రీనివాస్, చవాకుల రాజేష్‌కుమార్, బొంతు కాళిదాసు, సిబ్బంది పాల్గొన్నారు.

పెన్నాడ పాలెంలో పైప్‌లైన్ నిర్మాణానికి భూమి పూజ

పాలకోడేరు: పెన్నాడ పాలెం గ్రామంలో రూ.17 లక్షలు జల్ జీవన్ నిధులతో పైప్‌లైన్ నిర్మాణానికి బుధవారం డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామాల్లో జల్ జీవన్ పథకం ద్వారా విడుదలైన నిధులతో ఓహెచ్ఆర్, పైప్‌లైన్‌ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. పనులు నాణ్యతగా ఉండాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు, సర్పంచ్ చిల్లా అనూష, వైస్ ఎంపీపీలు ఆదాడ లక్ష్మీతులసి సోడదాశి నరేష్, ఎంపీటీసీ ఆరేపల్లి పెద్ద వెంకటస్వామి, విస్సాకోడేరు సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో భవిష్యత్ నాశనం

కాళ్ల: బాల్య వివాహాలు చేయడం వల్ల పిల్లల భవిష్యత్ నాశనం అవుతుందని తహసీల్దార్ టీపీ కృష్ణారావు అన్నారు. మండల కేంద్రం కాళ్ల అంగన్‌వాడీ కేంద్రంలో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.సూర్యకుమారి ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసీల్దార్ హాజరై మాట్లాడారు. బాల్య వివాహాలు వల్ల బాలికలు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారన్నారు. బాల్య వివాహాల్లో భాగస్వాములైన వారందరూ శిక్షార్హులు అవుతారని హెచ్చరించారు. బాల్య వివాహాలు నిరోధానికి అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బందా విజయ ప్రసంగి, కార్యదర్శి ఎస్.సింధూజ, కుమారి, కేదారీశ్వరి పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంచాలి


అధ్యాపకులకు ఆర్ఎంసీ తయారీపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

భీమవరం: విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంచేందుకు అధ్యాపకులు కృషి చేయాలని నిట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ మహబూబ్ సుభాని సూచించారు. డాక్టర్ బీవీ రాజు ఫౌండేషన్, విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ (విట్) సంయుక్త ఆధ్వర్యాన వన్ వీక్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌కు బుధవారం ఆయన హాజరై మాట్లాడారు. అధ్యాపకులు, విద్యార్థులకు తరగతి గదిలో బోధనతో పాటు ప్రాక్టికల్స్‌పై అవగాహన కల్పించాలన్నారు. తద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగు పర్చుకునేందుకు దోహదపడుతుందన్నారు. రెడీ మిక్స్ కాంక్రీట్ (ఆర్ఎంసీ) తయారీలో ఉపయోగించే మెటీరియల్స్, తయారీ విధానాన్ని ఇంజినీర్ సత్యనారాయణరాజు పర్యవేక్షణలో ప్రాక్టికల్‌గా వివరించారు.

ఆడపిల్ల చదువు-కుటుంబానికి వెలుగు

పాలకొల్లు అర్బన్: ఆడపిల్లలు చదువుకుంటే ఆ కుటుంబానికి ఎంతో ప్రయోజనమని జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఎస్‌వీఆర్ మూర్తిరాజు చెప్పారు. మండలంలోని అరట్లకట్ట జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం ఆడపిల్లను చదివిద్దాం- ఆడపిల్లను రక్షిద్దాం కార్యక్రమంలో భాగంగా బాలబాలికలలో ప్రతిజ్ఞ చేయించారు. పంచాయతీ కార్యదర్శి డి.మాధవి మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం వచ్చిందని, అలాగే బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని వివరిస్తూ ఎవరైనా ఆడపిల్లలను మానసికంగా, శారీరకంగా వేధిస్తే సచివాలయంలోని మహిళా పోలీస్‌కి ఫిర్యాదు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఎం టి.రూపాదేవి, ఎంఎస్‌కే ఐ.సునీల్, సహోపాధ్యాయురాలు ఎం.కోమలిరాణి, అంగన్‌వాడీ టీచర్లు కె.సత్యవతి, బి.లీలాకుమారి, కేవీ సుజాత, కె.రత్నమ్మ, సీహెచ్ సుబ్బలక్ష్మి, ఎస్.భవాని తదితరులు పాల్గొన్నారు.


అరట్లకట్ట జెడ్పీ ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న హెచ్ఎం ఎస్‌వీఆర్ మూర్తిరాజు

రామలింగేశ్వరుని సేవలో ఉమ

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామిని కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సంయుక్త కార్యదర్శి నండూరి ఉమ, ఢిల్లీ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. బుధవారం ఆలయానికి విచ్చేసిన ఉమకు ఆలయ అధికారులు ముందుగా పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. గణపతి, క్షీరారామలింగేశ్వరస్వామి, జనార్ధనస్వామి, లక్ష్మీ పార్వతి అమ్మవార్లకు పూజలు చేశారు. అనంతరం వేద ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి, చిత్రపటాన్ని, ప్రసాదం అందజేశారు. భారత్ సంకల్ప యాత్ర టూర్‌లో భాగంగా జిల్లాకు వచ్చినట్లు ఉమా తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ పెద్దిరాజు, ఎంపీడీఓ ఎస్.వెంకటేశ్వరరావు, ఆలయ చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి యాళ్ల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


నండూరి ఉమకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

వైభవంగా శోభాయాత్ర

పాలకొల్లు సెంట్రల్: పట్టణ విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో అయోధ్య రాముని అక్షింతలతో పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. బుధవారం స్థానిక హౌసింగ్‌బోర్డు కాలని రామాలయం నుంచి బుధవారపు వీధి రామాలయం వరకూ శోభా యాత్ర ఏర్పాటుచేశారు. విశ్వహిందూ పరిషత్ సభ్యురాలు సునీత మాట్లాడుతూ అయోధ్య రామాలయంలో జనవరి 22న శ్రీరాముడు గృహ ప్రవేశం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా నవంబర్ 5న స్వామివారి పవిత్ర అక్షింతలు రాష్ట్రంలో విజయవాడ లక్ష్మీనారాయణస్వామి ఆలయానికి వచ్చాయని తెలిపారు. అక్కడి నుంచి నవంబర్ 16న ప్రతీ జిల్లాకు తరలించారన్నారు. జిల్లా కేంద్రాల నుంచి బుధవారం నియోజకవర్గాలకు చేరుకున్నాయని తెలిపారు. ఈ అక్షింతలు 12 రోజులు పాటు ఈ రామాలయంలో ఉంటాయన్నారు. అనంతరం మండల కేంద్రాలకు తదుపరి గ్రామాలకు తరలిస్తామదన్నారు. పట్టణ రామాలయంలో ఉండే వరకూ ప్రతీ రోజు సాయంత్రం 5 గంటలకు విజయ మహా మంత్రం 108 సార్లు, హనుమాన్ చాలీసా ఒకసారి చదవాలన్నారు. జనవరి 1 నుంచి 5 వ తేది లోపు ప్రతీ ఇంటికి స్వామివారి అక్షింతలు, ఫొటో అందజేస్తామన్నారు. శోభాయాత్ర అనంతరం రామాలయంలో అక్షింతలు గర్భగుడిలో భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ సభ్యులు కేపీఎల్ నరసింహరాజు, తటవర్తి కృష్ణమూర్తి, భరత్, కాశంరెడ్డి శ్రీనివాసు, యాదంరెడ్డి రాంబాబు, ధర్మపరిరక్షణా సమితి అధ్యక్షులు గాదె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


అయోధ్య రామయ్య అక్షింతలతో పట్టణంలో శోభాయాత్ర

మొగల్తూరులో..

నరసాపురం రూరల్: అయోధ్య శ్రీరాముని సన్నిధి నుంచి తీసుకు వచ్చిన అక్షింతలను మొగల్తూరులో భక్తులు, విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్ సభ్యులు బుధవారం ఊరేగించారు. కుక్కలవారితోట రామాలయం, రుక్మిణీ సత్యభామా సమేత శ్రీరాజగోపాలస్వామి, ఆంజనేయస్వామి ఆలయం వద్ద భక్తులు దర్శించుకుని కేతకీపురం సామ్రాజ్యం వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద అక్షింతలను భద్రపరిచారు.

ఘనంగా నూతన చర్చి ప్రారంభోత్సవం

నరసాపురం రూరల్: ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలిగేందుకు ప్రార్థనా మందిరాలు ఎంతగానో దోహదపడతాయని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు అన్నారు. మొగల్తూరు మండలంలోని పాలకమ్మ చెరువు గ్రామంలో నూతనంగా నిర్మించిన క్రీస్తు లూథరన్ చర్చిని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ సభ్యులు ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉండాలని సంఘాన్ని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కత్తిమండ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.


లూథరన్ దేవాలయాన్ని ప్రాంభిస్తున్న శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు

మునిసిపల్ కమిషనర్‌గా బీఆర్ఎస్ శేషాద్రి

పాలకొల్లు సెంట్రల్: మునిసిపల్ కమిషనర్‌గా బీఆర్ఎస్ శేషాద్రి నియమితులయ్యారు. ఇటీవల డీఎంఏ కార్యాలయంలో రిపోర్ట్ చేయమని ఉత్తర్వులు రావడంతో ఇక్కడ నుంచి రిలీవ్ అయ్యారు. మంగళవారం పాలకొల్లు మునిసిపల్ కమిషనర్‌గా నియమితులవ్వాలని డీఎంఏ కార్యాలయం నుంచి ఉత్తర్వులు రావడంతో బీఆర్ఎస్ శేషాద్రి కమిషనర్‌గా గురువారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

అమ్మవారి జాతరకు శ్రీకారం

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం గునుపూడి గ్రామ దేవత శ్రీ ఆదిలక్ష్మి రాజ్యలక్ష్మి పోలేరమ్మ అమ్మవారి 33వ మహా జాతరకు శ్రీ ఆదిలక్ష్మి రజక యూత్ అసోసియేషన్, శ్రీ ఆదిలక్ష్మి రజక సంఘ సంయుక్త ఆధ్వర్యాన బుధవారం ఆలయంలో ప్రధాన అర్చకులతో ప్రత్యేక పూజాలు చేసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా శ్రీ ఆదిలక్ష్మి జాతర ఉత్సవ కమిటీ నిర్వాహకులు కొత్తపల్లి వెంకటేశ్వరరావు, నేదునూరి గంగాధరం ,దొమ్మేటి సుభయ్య, కొల్లేటి అయ్యప్పలు మీడియాతో మాట్లాడుతూ సంక్రాంతి సమయంలో రజక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జాతరకు ఒక ప్రత్యేకత ఉందని, ఈ జాతర 2024 జనవరి 21న ప్రారంభమై 28న ముగుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో చిటికెల లెఫ్ట్ బుజ్జి, ఆదిత్య బాబీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

యలమంచిలి: మేడపాడు అయ్యప్ప గురుస్వామి గుర్రాల వెంకట్రావు అయ్యప్ప మాల వరుసగా 36 ఏళ్ల వేసుకుని పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం స్థానిక అయ్యప్ప దీక్షా మందిరం వద్ద అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఉదయం రామ దేవుని పూజ నిర్వహించారు. సాయంత్రం కలశాలతో గ్రామోత్సవం చేశారు. రాత్రి తాటిపాక కృష్ణ గురుస్వామి బృందంతో అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. ముందుగా వినాయకునికి, సుబ్రహ్మణ్వేరునికి, కృష్ణునికి, మాలికాపురత్తమ్మకు పూజలు చేశారు. అనంతరం అయ్యప్ప పడిపూజ చేశారు. గురుస్వామి గుర్రాల వెంకట్రావు-నాగ సూర్యావతి, చల్లా సత్యనారాయణ-రామలక్ష్మి దంపతులు పడి పూజ చేశారు. సుమారు 200 మంది అయ్యప్ప మాలధారులు కలశ పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణస్వామి పాడిన అయ్యప్ప పాటలు పూజా మండపంలో ఉన్న వందలాది మంది భక్తులను అలరించాయి.


మేడపాడులో పడిపూజ నిర్వహిస్తున్న దృశ్యం

ఆహ్లాదంగా గౌడ, శెట్టిబలిజ వనసమారాధన

నరసాపురం రూరల్: యువత సమాజంలో విలువలు కలిగిన వ్యక్తులుగా పెరిగి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ అన్నారు. కార్తీకమాసం సందర్భంగా గౌడ, శెట్టిబలిజ కులస్తులు బుధవారం పేరుపాలెం బీచ్‌లో ఏర్పాటు చేసుకున్న కార్తీక వనసమారాధనలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సంఘ నాయకుడు గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) మాట్లాడుతూ విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని గౌడ, శెట్టిబలిజ కులస్థులంతా తమపిల్లలను చదివించాలని సూచించారు. యువత సమాజంలో విలువలు కలిగిన వ్యక్తులుగా పెరిగి ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు దొమ్మేటి సుధాకర్, జుత్తిగ నాగరాజు, పాలా రాంబాబు, జోగి పండు, కడలి సోంబాబు, గుత్తుల రవి, చెల్లుబోయిన వాసు, దొంగ స్వామి, బొక్కా చంటి తదితరులు పాల్గొన్నారు.


సమారాధనలో పాల్గొన్న శెట్టిబలిజ నాయకులు

శిథిలావస్థకు చేరిన శివాలయం తొలగింపు


వెలగలేరులో శిథిలావస్థకు చేరిన ఆలయాన్ని తొలగిస్తున్న దృశ్యం

పెనుమంట్ర: పెనుమంట్ర మండలం వెలగలేరు గ్రామంలో లోలెవల్‌లో ఉండి, శిథిలావస్థకు చేరిన శ్రీపార్వతి రామలింగేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి డిసెంబరు 6న శంకుస్థాపన చేయనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ కన్వీనర్ గుడిమెట్ల వీర్రెడ్డి తెలిపారు. శిథిలావస్థకు చేరిన అలయాన్ని పునర్నిర్మించేందుకు గ్రామస్తులు రూ.50లక్షల విరాళాలు అందజేయగా దేవదాయశాఖ మరో కోటి రూపాయలు అందజేస్తుందని, ఈ నిధులతో ఆలయాన్ని పునర్నిర్మించేందుకు పాత శిథిల ఆలయాన్ని తొలగిస్తామని వైఎస్సార్‌సీపీ నాయకులు, సొసైటీ మాజీ అధ్యక్షులు కొవ్వూరి పుత్రరెడ్డి తెలిపారు. మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు సహకారంతో దేవదాయశాఖ నిధులు మంజూరు చేసిందని తెలిపారు. వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కర్రి సురేష్‌రెడ్డి, కర్రి సోమిరెడ్డి, పడాల కేశవరెడ్డి పాల్గొన్నారు.

ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం


కలగంపూడిలో గుబ్బల పెద్దిరాజుకు రూ.10 వేల చెక్కు అందజేస్తున్న పెన్మెత్స బుద్ధరాజు

యలమంచిలి: మండలంలోని కలగంపూడి గ్రామానికి చెందిన గుబ్బల పెద్దిరాజుకు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో వెన్నెపూస దెబ్బతింది. దీంతో అతను నడవలేని స్థితిలో మంచానికే పరిమితమయ్యాడు. స్థానికులు ద్వారా విషయం తెలుసుకున్న వసుధ ఫౌండేషన్ పాలకొల్లు శాఖ కన్వీనర్ పెన్మెత్స బుద్ధరాజు విషయాన్ని ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజుకు తెలపడంతో ఆయన రూ.10 వేల చెక్కు పంపించారు. ఆ చెక్కును గ్రామ ఉప సర్పంచ్ పి సత్యనారాయణ, వసుధ ఫౌండేషన్ పాలకొల్లు శాఖ కన్వీనర్ పెన్మెత్స బుద్ధరాజు బుధవారం పెద్దిరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా పెద్దిరాజు, అతని కుటుంబ సభ్యులు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

అఖండ అన్నసమారాధన

ఆకివీడు: శివ ప్రసాదం మహా ప్రసాదమని ఆకివీడు భీమేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గుర్రం హరనాథ్ అన్నారు. కార్తీక అన్నసమారాధన కమిటీ ఆధ్వర్యాన ఆలయ ప్రాంగణంలో బుధవారం అఖండ అన్నసమారాధనను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, వైస్ చైర్మన్ పుప్పాల పండు, విప్ పడాల శ్రీనివాసరెడ్డి, తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ జగ్గరోతు విజయ్‌కుమార్, పెద్దింటమ్మ దేవస్థానం చైర్మన్ బొమ్మారెడ్డి మాధవరెడ్డి, డైరెక్టర్లు, బూత్ కన్వీనర్ కుంకట్ల దానయ్య, ఈఓ శ్రీనివాస రంగరాజు తదితరులు పాల్గొన్నారు.